www.aksharadarbar.com
శుక్రవారం 25, మార్చి 2024
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక వరంగల్ | సంచిక :48 | సంపుటి :02 | పేజీలు : 05 | వెల : 06

అన్ని స్థానాలకు బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీనివాస్ యాదవ్

03

లోక్‌సభ బరిలో మాజీ గవర్నర్

తమిళనాడులో నామినేషన్ దాఖలు చేసిన తమిళిసై

04

కారు టూ కమలం!

- బీఆర్ఎస్ నుంచి వచ్చిన నేతలకు బీజేపీ పెద్దపీట
- రాష్ట్రంలో 17 స్థానాల్లో ఆరింట వారికే అభ్యర్థిత్వం
- వరంగల్, మహబూబాబాద్ లో మాజీ గులాబీలకే ఛాన్స్
- గులాబీలను కమలదళంలో చేర్చే పనిలో అరూరి, సీతారాం నాయక్
- వీరిద్దరూ బీఆర్ఎస్ వీడి బీజేపీలో చేరుతారని ముందే చెప్పిన 'అక్షర దర్బార్'

2

రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నేతలు మునుపెన్నడూ లేని రీతిలో కండువాలను మార్చేస్తున్నారు. ఇన్నాళ్లు తాము పనిచేసిన పార్టీని వీడి మరో పార్టీలోకి జంపు అవుతున్నారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణలో ఇదే జరుగుతుంది. కొద్ది నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడం, కాంగ్రెస్ కొలువుతీరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ లోని నేతలు ఇటీవలి కాలంగా కారు దిగిపోతున్నారు. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. కొందరు కాంగ్రెస్, మరికొందరు కాషాయ తీర్థం పుచ్చుకుంటున్నారు. వీరిలో సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు ఉంటున్నారు. ముందుగా ఒప్పందం కుదుర్చుకొని తమ పార్టీలో చేరిన నేతలకు ఆయా రాజకీయ పార్టీ లోక్ సభ స్థానాల నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తుంది. అభ్యర్థిత్వాన్ని కేటాయిస్తుంది. ఇందులో కాంగ్రెస్, బీజేపీ పోటీ పడుతున్నట్లు కనపడుతుంది. బీఆర్ఎస్ నుంచి తమ పార్టీలోకి వచ్చిన నేతలకు చేవెళ్ల, సికింద్రాబాద్ వంటి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే ఛాన్స్ ఇవ్వగా తామేమి తక్కువ కాదనే రీతిలో బీజేపీ వ్యవహరించింది. కారు దిగి తమ పార్టీలో చేరిన నేతల్లో ఒక్కరిద్దరికి కాదు ఏకంగా ఆరుగురిని తమ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది. వీరిలో వరంగల్, మహబూబాబాద్ లోక్ సభ స్థానాల బీజేపీ అభ్యర్థులు అరూరి రమేష్, అజ్మీర సీతారాం నాయక్ ఉన్నారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి

- వరంగల్ ఎంపీ బరిలో నిలిచేందుకు బీఆర్ఎస్ నేత యత్నం
- బీజేపీలో కూడా పెరుగుతున్న ఆశావాహులు
- ఓ నేతతో కమలం పెద్దలకు టచ్ లోకి..
- వరంగల్ పార్లమెంట్ లో మారుతున్న రాజకీయ సమీకరణాలు

బీజేపీలోకి బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే...?

కమలం వైపు..

అడుగులు

14 Feb 2024 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/559

'అక్షర దర్బార్'లో ప్రచురితమైన కథనం..



వరంగల్ బీజేపీ అభ్యర్థి అరూరి!

04

- ప్రధాన మోదీ సమక్షంలో కమలదళంలోకి..
- బలమైన నేతగా గుర్తింపు
- బీఆర్ఎస్ నుంచి కడియం కావ్యకు ఖరారు కావడంతో మనస్తాపం..
- గులాబీ పార్టీలో సరైన ప్రాధాన్యత లేకపోవడంతో నిర్ణయం..
- బీజేపీ నుంచి ప్రకటన తరువాయి.. ప్రచారానికి ఏర్పాట్లు..

బీఆర్ఎస్ పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఇప్పటికే పలువురు ఎంపీలు, మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరు కారు దిగి కాంగ్రెస్, కమలం గూటికి చేరుకుంటున్నారు. తాజాగా మరో నేత గులాబీ దళం నుంచి బీజేపీలో చేరారు. వరంగల్ జిల్లా బీఆర్ ఎస్ అధ్యక్షుడు, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ప్రధాని మోదీ సమక్షంలో సోమవారం బీజేపీలో చేరారు. ఆయన వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా బరిలో దిగే అవకాశం ఉంది. బీజేపీ అధిష్టానం ప్రకటనే తరువాయి.. ఆయన ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

- అక్షర దర్బార్, వరంగల్ ప్రధాన ప్రతినిధి

04 Mar 2024 - Page 1
https://www.aksharadarbar.com/epaper/clip/558

'అక్షర దర్బార్'లో ప్రచురితమైన కథనం..

హ్యాపీ హోలీ..

అంబరాన్నంటిన సంబరాలు

3

తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా సోమవారం హోలీ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే చిన్న పెద్దా తారతమ్యం లేకుండా ఒకరికొకరు ఆప్యాయతతో హోలీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ రంగులు చల్లుకున్నారు. ఆయా పార్టీల నాయకులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు రంగులు చల్లుకుంటూ పండగ సంబురాలు జరుపుకున్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా కుటుంబ సభ్యులతో హోలీ పండుగను జరుపుకున్నారు.

పండుగ రోజున విషాదం

నదిలో నలుగురు, యాక్సిడెంట్ లో ఇద్దరు, కెనాల్ లో మరో ఇద్దరు...

2

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక

కారు టు కమలం..!

బీఆర్ఎస్ నుంచి వచ్చిన నేతలకు బీజేపీ పెద్దపీట

- **రాష్ట్రంలో 17 స్థానాల్లో ఆరింట వారికే అభ్యర్థిత్వం**
- **వరంగల్, మహబూబాబాద్ లో 'మాజీ' గులాబీలకే ఛాన్స్**
- **గులాబీలను కమలదళంలో చేర్చే పనిలో అరూరి, సీతారాం నాయక్**
- **వీరిద్దరూ బీజేపీలో చేరుతారని ముందే చెప్పిన 'అక్షర దర్బార్'**



అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి:

రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. నేతలు మునుపెన్నడూ లేని రీతిలో కండువాలను మార్చేస్తున్నారు. ఇన్నాళ్లు తాము పనిచేసిన పార్టీని వీడి మరో పార్టీలోకి జంపు అవుతున్నారు. పార్టీ బలోపేతం, గెలుపే లక్ష్యంగా ఆయా రాజకీయ పార్టీ వలసలను ప్రోత్సహిస్తుంది. తమ పార్టీలో చేరిన నేతలకు పెద్దపీట వేస్తోంది. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణలో ఇదే జరుగుతుంది. కొద్ది నెలల క్రితం జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారాన్ని కోల్పోవడం, కాంగ్రెస్ కొలువుతీరిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో బీఆర్ఎస్ లోని నేతలు ఇటీవలి కాలంగా కారు దిగిపోతున్నారు. బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పి ఇతర పార్టీల్లో చేరుతున్నారు. కొందరు కాంగ్రెస్, మరికొందరు కాషాయ తీర్థం పుచ్చుకుంటున్నారు. వీరిలో సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ముఖ్య నేతలు ఉంటున్నారు. ముందుగా ఒప్పందం కుదుర్చుకొని తమ పార్టీలో చేరిన నేతలకు ఆయా రాజకీయ పార్టీ లోక్ సభ స్థానాల నుంచి పోటీ చేసే అవకాశం కల్పిస్తుంది. అభ్యర్థిత్వాన్ని కేటాయిస్తుంది. ఇందులో కాంగ్రెస్, బీజేపీ పోటీ పడుతున్నట్లు కనపడుతుంది. బీఆర్ఎస్ నుంచి తమ పార్టీలోకి వచ్చిన నేతలకు చేవెళ్ల, సికింద్రాబాద్ వంటి స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేసే ఛాన్స్ ఇవ్వగా తామేమి తక్కువ కాదనే రీతిలో బీజేపీ వ్యవహరించింది. కారు దిగి తమ పార్టీలో చేరిన నేతల్లో ఒక్కరిద్దరికి కాదు ఏకంగా ఆరుగురిని తమ పార్టీ అభ్యర్థులుగా ప్రకటించింది. వీరిలో వరంగల్, మహబూబాబాద్ లోక్ సభ స్థానాల బీజేపీ అభ్యర్థులు అరూరి రమేష్, పోరిక సీతారాం నాయక్ ఉన్నారు.

పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకొని తమ పార్టీ నుంచి పోటీ చేసే అభ్యర్థులను ఖరారు చేయడంలో మొదటి నుంచి తొలి నుంచి బిజెపి ముందంజలో ఉంది తాజాగా ఎన్నికల షెడ్యూల్ కూడా వెలువడంతో తెలంగాణ రాష్ట్రంలోని 17 స్థానాలకు బీజేపీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. తాజాగా ఆదివారం వరంగల్, ఖమ్మం పార్లమెంటు స్థానాల నుంచి తమ పార్టీ అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్ నుంచి అరూరి రమేష్, ఖమ్మం నుంచి తాండ్ర వినోద్ కుమార్ అభ్యర్థిత్వాలను ఖరారు చేసింది. అంతకుముందు 15 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. తాజాగా ప్రకటించిన ఇద్దరు అభ్యర్థులతో మొత్తం 17 స్థానాలకు బీజేపీ అభ్యర్థులను ప్రకటించినట్లయింది. ఈ 17 స్థానాల్లో బీజేపీ నుంచి బరిలో దిగిన అభ్యర్థుల్లో ఆరుగురు ఇటీవల బీఆర్ఎస్ నుంచి కమలదళంలోకి వచ్చిన వారే కావడం గమనార్హం. ఈ ఆరుగురిలో జహీరాబాద్ సిట్టింగ్ ఎంపీ బీబీ పాటిల్, నాగర్ కర్నూల్ ఎంపీ రాములు కుమారుడు భరత్ ప్రసాద్, ఆదిలాబాద్ లో మాజీ ఎంపీ జీ నగేష్, నల్గొండలో మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి, మహబూబాబాద్ నుంచి సీతారాం నాయక్, వరంగల్ నుంచి అరూరి రమేష్ రమేష్ ఉన్నారు. 17 పార్లమెంటు నియోజకవర్గాల్లో మూడింట ఒకటో వంతు అంటే ఆరు స్థానాల్లో బీఆర్ఎస్ ను వీడి కాషాయ కండువా కప్పుకున్న మాజీ లే ఉండటం రాజకీయంగా ఆసక్తి రేపుతుంది. సామాజిక సమీకరణలకు ప్రాధాన్యమిస్తూనే బీఆర్ఎస్ నుంచి తమ పార్టీలో చేరిన నేతలకు బీజేపీ అధిష్టానం పెద్ద పీట వేసింది. ముఖ్యంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని మానుకోట, వరంగల్ లోక్ సభ స్థానాల నుంచి బీజేపీ అభ్యర్థులుగా మాజీ గులాబీలే బరిలో దిగడం విశేషం.

చేరికలపై నజర్...

బీఆర్ఎస్ ను వీడి బీజేపీ అభ్యర్థులుగా పార్లమెంటు ఎన్నికల బరిలో నిలిచిన 'మాజీ'లు బీఆర్ఎస్ నుంచి బీజేపీ లోకి చేరికలపై దృష్టి సారించారు. ప్రధానంగా వరంగల్, మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలను పలువురిని బీజేపీలోకి ఆహ్వానించే పనిలో ఉన్నారు. ఇందులో భాగంగా బీఆర్ఎస్ లో ఇన్నాళ్లు తమ వెంట, తమకు టచ్ లో ఉన్న నేతలు, కార్యకర్తలను కలుస్తున్నారు. కారు దిగి కమలదళంలో చేరాలని ఆహ్వానిస్తున్నారు. ఇప్పటికే బీఆర్ఎస్ లోని కొందరిని తమ వెంట బీజేపీలోకి తీసుకెళ్లారు. అరూరి రమేష్ వెంట వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ నేతలు కొందరు ఇప్పటికే కాషాయతీర్థం పుచ్చుకున్నారు. ఆయనతోపాటు సీతారాం నాయక్ బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వలసల కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని బీఆర్ఎస్ శ్రేణులతో ఆరూరి రమేష్, మహబూబాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని గులాబీ నేతలను కొందరిని సీతారాంనాయక్ సంప్రదించినట్లు సమాచారం. ఆరూరి రమేష్, సీతారాం నాయక్ గెలుపును ఛాలెంజ్ తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. బీఆర్ఎస్ నుంచి వలసలతో బీజేపీ మరింత బలోపేతం కావడంతో పాటు ప్రధాన మంత్రి మోడీ చరిష్మాతో తమ గెలుపు సునాయాసం కాగలదని భావిస్తున్నట్లు సమాచారం. త్వరలోనే బీజేపీలోకి కొందరు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల చేరికకు అభ్యర్థులిద్దరూ సన్నాహాలు చేస్తున్నట్లు రాజకీయంగా చర్చనీయమైంది.

ముందే చెప్పిన 'అక్షర దర్బార్'

వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్, మహబూబాబాద్ మాజీ ఎంపీ పోరిక సీతారాంనాయక్ బీఆర్ఎస్ వీడి బీజేపీలో చేరేందుకు సిద్ధమయ్యారని, వరంగల్, మహబూబాబాద్ లోక్ సభ స్థానాల నుంచి బీజేపీ అభ్యర్థులు వీరే అవతారని 'అక్షర దర్బార్' దినపత్రిక ముందుగానే చెప్పింది. ఈ మేరకు వేరువేరుగా కథనాలు కూడా ప్రచురితమయ్యాయి. ఊహించినట్లుగానే సీతారాం నాయక్, ఆరూరి రమేష్ కారు దిగి కమలదళంలో చేరడం, ఒకరి తర్వాత ఒకరికి మహబూబాబాద్, వరంగల్ లోక్ సభ స్థానాల నుంచి బీజేపీ అభ్యర్థిత్వం దక్కటం జరిగింది. పార్టీ అధిష్టానం తమను అభ్యర్థులుగా ప్రకటించడంతో ఆరూరి రమేష్, సీతారాంనాయక్ ఆయా నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. బీజేపీ శ్రేణులను, ప్రజలను కలుస్తున్నారు. కమలదళంలో ఉత్సాహం నింపే దిశగా ముందుకు వెళ్తున్నారు.

పండగ మిగిల్చిన విషాదం

- **ఈతకు వెళ్లి నలుగురు..**
- **రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బీటెక్ విద్యార్థుల మృతి**
- **కెనాల్ లో ఇద్దరు గల్లంతు**

అక్షర దర్బార్, ములుగు/కౌటల : హోలీ వేడుకలు విషాదాన్ని మిగిల్చాయి. వేర్వేరు ప్రమాదాల్లో ఐదుగురు మృతి చెందగా మరో వ్యక్తి ఆచూకీ లభించలేదు. ఈ ఘటనలకు సంబంధించి వివరాలు.. కొమురంభీం జిల్లా కౌటాల మండలం తాటిపెల్లి సమీపంలోని వార్దా నదిలో ఈతకు వెళ్లిన నలుగురు యువకు మృతి చెందారు. వేడుకలు జరుపుకొని నదిలోకి స్నానానికి వెళ్లిన సంతోష్, ప్రవీణ్, కమలాకర్, సాయి గల్లంతయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు గజ ఈతగాళ్లతో గాలింపు చర్యలు ప్రారంభించారు. ఈతగాళ్లు గల్లంతైన వారి మృతదేహాలను బయటకు తీశారు. వీరంతా కౌటల మండలం నదిమాబాద్ వాసులుగా గుర్తించారు. మరో ఘటనలో ములుగు జిల్లా రామప్ప సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బీటెక్ విద్యార్థులు మృతి చెందారు. వెంకటాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉమ్మడి ఉమేష్ (22), లక్ష్మీదేవిపేటకు చెందిన ఎంబడి శృశాంత్ (22) ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా వాహనం అదుపుతప్పి చెట్టును ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో వారు అక్కడికక్కడే మృతిచెందారు. వరంగల్ కాకతీయ కెనాల్ లో ఇద్దరు గల్లంతయ్యారు. వీరిలో ఒక పాపను స్థానికులు రక్షించినట్లు తెలుస్తోంది. మరొకరి జాడ తెలియాల్సి ఉంది. వీరి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

మృత్యువాత పడిన విద్యార్థులు

ఎన్నికల బరిలో వీరప్పన్ కూతురు

అక్షర దర్బార్, చెన్నై : ఏనుగు దంతాల స్మగ్లర్ గా పేరున్న వీరప్పన్ కూతురు విద్యా వీరప్పన్ లోక్ సభకు పోటీ చేయనున్నారు. ఈ మేరకు కృష్ణగిరి స్థానం నుంచి ఆమె బరిలో నిలవనున్నారు. బెంగళూరులో లా డిగ్రీ పూర్తి చేసిన ఆమె నామ్ తమిజార్ కట్చి పార్టీ తరపున పోటీ చేయనున్నారు. ఆమె భారతీయ జనతా పార్టీ నుంచి ఎన్టీకేలోకి మారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా..

నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

అక్షరదర్బార్, దుగ్గొండి : కష్టకాలంలో పార్టీ గెలుపునకు సహకరించిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం దుగ్గొండి మండలం శివాజీ నగర్ గిర్నిబావి, చాపలబండ, రంగాపురం గ్రామాల నుంచి వివిధ పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా చూసుకుంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు

పార్టీలో చేరిన నాయకులతో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

హైదరాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థిగా శ్రీనివాస్ యాదవ్

అక్షర దర్బార్, హైదరాబాద్ : అతి త్వరలో జరిగే లోక్ సభ ఎన్నికలకు బీఆర్ఎస పార్టీ అభ్యర్థుల ఎంపిక పూర్తి చేసింది. రాష్ట్రంలో 17 స్థానాలు ఉండగా ఇప్పటికే 16 స్థానాలకు బరిలో నిలిచే వారి పేర్లను పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. హైదరాబాద్ స్థానం పెండింగులో ఉండగా ఆ స్థానం నుంచి గడ్డం శ్రీనివాస్ యాదవ్ పేరును ప్రకటించారు. దీంతో అభ్యర్థుల ఎంపిక పూర్తయింది. అభ్యర్థుల ఎంపికలో కేసీఆర్ సామాజిక సమతూకం పాటించినట్లు స్పష్టమవుతోంది. బహుజన ప్రజల విశ్వాసాన్ని ఆకర్షించేలా నిర్ణయాలు తీసుకున్నట్లు అర్థమవుతున్నది. ప్రజాబలం వున్న నేతలను ఎంపికచేసి ప్రత్యర్థి పార్టీలకన్నా విజయావకాశాలు మెరుగ్గా సాధించే పరిస్థితి కల్పించారని రాజకీయ విశ్లేషకుల అభిప్రాయం.

పండుగ రోజు విషాదం..

చర్లపల్లిలో ఆటో బోల్తా
ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

అక్షర దర్బార్, పరకాల : హోలీ పండుగ రోజు నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో విషాద ఘటన చోటు చేసుకుంది. చర్లపల్లి గ్రామానికి చెందిన యువకులు గ్రామంలో హోలీ వేడుకల్లో పాల్గొని కమలాపూర్ మండలం శనిగరం గ్రామానికి వెళ్లి తిరిగి వస్తుండగా గోపాలపూర్ శివారులో ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో శనిగరం వంశీ (21) అక్కడికక్కడే మృతి చెందారు. అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైనట్లు తెలిపారు. పండుగ రోజు గ్రామానికి చెందిన యువకుడు మృతి చెందడంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఘటన స్థలానికి కమలాపూర్ పోలీసులు చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

రామయ్య పెండ్లి పనులు షురూ..

అక్షర దర్బార్, భద్రాచలం : భద్రాచలంలో సీతారాముల కళ్యాణ వేడుకల పనులు ప్రారంభమయ్యాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కళ్యాణాన్ని తిలకించడానికి వస్తుంటారు. ఉత్సవాల్లో భాగంగా సోమవారం తిరుమంజనం కార్యక్రమాన్ని నిర్వహించారు. కళ్యాణ సమయంలో అవసరమయ్యే తలంబ్రాలను కలపడం, పసుపు కొమ్ములు దంచడం వంటి పనులు పూర్తిచేశారు.

హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

హోలీ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

అంబరాన్నంటిన.. హోలీ సంబురాలు..!

- రంగులు చల్లుకుని సంబురాలు చేసుకున్న ప్రజలు
- వేడుకల్లో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు

అక్షర దర్బార్ నెట్ వర్క్ : దేశవ్యాప్తంగా సోమవారం హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ లడఖ్ లోని లేహ్ సైనిక స్థావరాన్ని సందర్శించారు. సైనికులతో కలిసి ఆయన హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఢిల్లీ మన దేశ రాజధాని, ముంబయి మన ఆర్థిక రాజధాని.. అలాగే లడఖ్ మన ధైర్యానికి రాజధాని అని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో పండుగ జరుపుకున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా రంగుల పండగలో హుషారుగా పాల్గొన్నారు. వేడుకల్లో డీసీపీలు అబ్దుల్ బారి, రవీందర్, అదనపు డీసీపీలు రవి, సంజీవ్, సురేష్ కుమార్ పాల్గొన్నారు.

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి
జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

అక్షర దర్బార్, జనగామ: హోలీ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన హోలీ సంబరాల్లో కలెక్టర్ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. వేడుకలో కలెక్టరేట్ పరిపాలన అధికారి రవీందర్, సిబ్బంది పాల్గొన్నారు.

భూపాలపల్లిలో..

అక్షర దర్బార్, జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి : జిల్లా పోలీసు కార్యాలయంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో ఎస్పీ, పోలీస్ అధికారులు, సిబ్బంది పాత్రికేయులతో కలిసి నృత్యాలు చేసి హోలీ సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, భూపాలపల్లి, కాటారం, చిట్యాల, మహాదేవ్ పూర్ సీఐలు నరేష్ కుమార్, నాగార్జునరావు, మల్లేష్, రాజేశ్వర్ రావు, రిజర్వ్ ఇన్ స్పెక్టర్లు నగేష్, కిరణ్, రత్నం పాల్గొన్నారు.

పరకాలలో..

అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో సోమవారం హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి.

హోలీ వేడుకల్లో పాల్గొన్న చిన్నారి

కాంగ్రెస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి నివాసంలో కలిసి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కాంగ్రెస్ నాయకులతో కలిసి హోలీ సంబురాల్లో పాల్గొన్నారు.

చల్లా ధర్మారెడ్డి నివాసంలో..

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

పరకాల పట్టణంలో బీజేపీ అధ్యక్షుడు మార్త భిక్షపతి ఆధ్వర్యంలో హోలీ సంబురాలు ఘనంగా జరిగాయి. డప్పు చప్పుళ్లతో ఊరేగింపుగా నాయకులు కలిసి రంగులు చల్లుకుంటూ స్వీట్లు పంచుకుంటూ హోలీ సంబరాలు నిర్వహించారు.

వేడుకల్లో పాల్గొన్న వరంగల్ పోలీస్ కమిషనర్

మనవడితో కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్న సీఎం

వేడుకల్లో పాల్గొన్న పరకాల ఎమ్మెల్యే రేవూరి

కార్యకర్తలతో కలిసి హోలీ ఆడుతున్న అరూరి

వేడుకల్లో పాల్గొన్న జనగామ కలెక్టర్ దంపతులు

వేడుకల్లో పాల్గొన్న భూపాలపల్లి ఎస్పీ

వేడుకల్లో పాల్గొన్న మానుకోట కలెక్టర్

కుచే(బే)రుడి (తో) కష్టాలు..

- బిల్లుల చెల్లింపుల్లో జాప్యంతో ఉద్యోగుల పాట్లు
- మధ్యాహ్న భోజన కార్మికుల పరిస్థితి మరీ దారుణం
- ప్రభుత్వం మారని పరిస్థితి..
- ఏడాదిగా యాథాతథ స్థితి
- ఈ కుబేర్ వద్ద పెండింగులో వందల కోట్ల నిధులు

అక్షర దర్బార్ , ఖానాపూర్: రాష్ట్ర కుబేరుడు కాస్తా కుచేలుడు అయ్యాడు... నానాటికి పేరుకుపోతున్న బిల్లుల భారం మోయలేక కుదేలవుతున్నాడు. ఇదేంటి కుబేరుడి పరిస్థితి ఇలా ఉంది అనుకుంటున్నారా..అవును మీరు చదువుతున్నది నిజమే... ఉద్యోగ , ఉపాధ్యాయ , పెన్షనర్లకు చెల్లించాల్సిన బాకీతో పాటు బడ్జెట్ బిల్లులు కుప్పలా పేరుకుపోయినప్పటికీ, చెల్లించలేని స్థితిలో రాష్ట్ర ఆర్థిక శాఖ కుబేరుడు ఉన్నాడు. గత ఆర్థిక సంవత్సరం ముగింపు సందర్భంగా తిరస్కరించబడిన బిల్లుల్లో కూడా ఈ సంవత్సరం ముగింపు సమయం వచ్చిన కూడా చాలావరకు చెల్లించకపోవడం గమనార్హం. రాష్ట్ర ఖజానాలో వందల కోట్ల పెండింగ్ బిల్లులు పాస్ అయినప్పటికీ నగదు చెల్లింపులు లేకుండా ఈ కుబేరుడి వద్ద ప్రభుత్వ అప్రూవల్ కోసం వేచి ఉన్నాయి. మరో మూడు రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో ఈ బిల్లులు లబ్ధిదారులకి చెల్లిస్తారా లేదా గత ప్రభుత్వ విధానంలో భాగంగా తిరస్కరించి తిరిగి కాలయాపన చేస్తారా అనేది ప్రశ్నార్థకంగా మారింది.

ఉద్యోగుల, పెన్షనర్ల కష్టాలు:

గత రెండు సంవత్సరాలుగా ఉద్యోగులు న్యాయంగా పొందాల్సిన బిల్లులు కూడా సమయానికి అందుకోలేక తీవ్ర అసహనంగా ఉన్నారు. రిటైర్మెంట్ అయిన రోజునే సకల లాంఛనలతో చెల్లిస్తామన్న పదవీ విరమణ బెనిఫిట్స్ కోసం ఏండ్ల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి గత ప్రభుత్వ హయాంలో ఉంది. ఆర్థిక లోటుపాట్లు ఉండడంతో ఇప్పటికీ కూడా అదే పరిస్థితి కొనసాగుతుండడంతో పెన్షనర్ల లో తీవ్ర అసంతృప్తి నెలకొన్నది. ఒకేసారి ఇవ్వాల్సిన పీఆర్సీ బకాయిలు సైతం వివిధ ఇన్ స్టాల్ మంట్ల రూపంలో ఇచ్చేలా తెచ్చారు. పోనీ అదే ఇచ్చారా అంటే పి.ఆర్.సి ఏరియర్స్ కూడా 18 ఇన్ స్టాల్ మంట్లకి గానై 10కి పైగానే బాకీ ఉన్న పరిస్థితి నెలకొన్నది. ప్రకటించని డి.ఏ ల సంగతి పక్కన పెడితే ఉన్న బిల్లులు కూడా ఆర్థిక సంవత్సరం ముగిసే నాటికి చెల్లించలేని స్థితిలో ఉంది. దీనికి తోడు ఉద్యోగుల సరెండర్ లీవులు , మెడికల్ బిల్లులతో పాటు ఇతర బిల్లులు పెండింగులో ఉండడంతో ఉద్యోగ, ఉపాధ్యాయులకి ఆర్థిక తిప్పలు ప్రభుత్వం మారినప్పటికీ మారలేదు. ఉద్యోగ, పెన్షనర్లు ఏవైతే ప్రయోజనాలు ఆశించి కొత్త ప్రభుత్వ ఏర్పాటులో కీలక పాత్ర పోషించారో అవి నేటికి కార్యరూపం దాల్చకపోవడంతో వారు తీవ్ర నిరాశలో ఉన్నారు.

బిల్లులు రాక ఎండీఎం వర్కర్ల పాట్లు..

పాఠశాలల్లో వంట చేసే మధ్యాహ్న భోజన వర్కర్లకు సకాలంలో బిల్లులు చెల్లించలేని పరిస్థితి ఉంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా నిర్వహించే ఈ పథకంలో పీఎఫ్. ఎంఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధుల చెల్లింపులు , ఐఎఫ్ఎంఐఎస్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం చెల్లింపులు చేస్తుంది. ఇప్పటివరకు పి.ఎఫ్.ఎం.ఎస్ ద్వారా జనవరి వరకు చెల్లింపులు చేయగా, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా చెల్లింపులు చేసే ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్ లో గత నాలుగు నెలలుగా బిల్లులు చెల్లింపులు కాకుండా పెండింగ్ లో ఉన్నాయి. మధ్యాహ్న భోజన కార్మికులు దారిద్ర్య రేఖకి దిగువన ఉన్న బలహీన వర్గాలకి చెందిన వారు కావడంతో నెలల తరబడి ముందస్తుగా పెట్టుబడి పెట్టి ఈ పథకాన్ని విజయవంతం చేయడానికి అప్పులపాలవుతున్నారు. పెరిగిన కిరాణా , గ్యాస్ ధరలకి సరిపడా వంట రేట్ ఇవ్వకపోవడంతో పాటు ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఎండీఎం కార్మికులు ఆర్థిక కష్టాల్లో కొట్టుమిట్టాడుతున్న పరిస్థితి ఉంది. మార్చ్ లో ఆర్థిక సంవత్సరం ముగింపు ఉన్న నేపథ్యంలో బిల్లులు వెనక్కి పోకుండా వెంటనే చెల్లించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

ఇదీ ఈ కుబేరుడి రహస్యం...:

తెలంగాణ ఏర్పాటుకి పూర్వం డి.డి.ఓ సైట్ ద్వారా చేసే చెల్లింపులు జరిగేవి.ఖజానా కార్యాలయం తో లింక్ అయిన బ్యాంకు కి బిల్లులు వెళ్లి బ్యాంకులు లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు జమచేసేవి.ఇదంతా రోజుల వ్యవధిలో జరిగేవి. కానీ గత ప్రభుత్వ హయాంలో పాత ఖజానా చెల్లింపుల వెబ్సైట్ స్థానంలో ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్ అనే ఒక నూతన విధానాన్ని తీసుకువచ్చారు. ప్రతి బిల్లు చెల్లింపు వివరాలు ఆన్లైన్ లో ఉండే ఉద్దేశ్యం పేరుతో తెచ్చిన ఈ విధానంలో పాస్ అయిన బిల్లులు అన్నీ రాష్ట్ర ఆర్థిక శాఖ వద్దకు చేరుకుంటాయి. అక్కడ ఈ బిల్లులు ఈ– కుబేర్ వద్ద పెండింగ్ లో ఉంటాయి.ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చిన బిల్లులు కూడా ప్రభుత్వ ఖజానా లో డబ్బులు లేకపోవడంతో పెండింగ్ లో ఉండి లబ్ధిదారులకి సకాలంలో అందటం లేదు. రాష్ట్రంలో ఆర్థిక లోటుపాట్లతో ప్రతిష్ఠాత్మక ఈ–కుబేరుడు నేడు కుచేలుడయ్యాడు. కుచేలుడైన కుబేరుడు ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తో పాటు దారిద్ర్య రేఖ దిగువన ఉన్న కార్మికులకి కూడా ప్రభుత్వం ద్వారా అందాల్సిన బాకీలు చెల్లించలేక చతికిల పడతాడో లేదో పూర్వ జవసత్వం తెచ్చుకొని కుబేర స్థానంలో కూర్చుంటాడో తేలాల్సి ఉంది. చివరగా వందల కోట్ల బిల్లులు బకాయిల రూపంలో ఖజానా కార్యాలయాల్లో మూలుగుతున్నాయి. మరో మూడు రోజులు మాత్రమే పని దినాలు ఉన్నందున బిల్లులు రిజెక్ట్ అయితే మళ్లీ చెల్లింపుల్లో జాప్యం అయ్యే అవకాశం ఉన్నందున వీటిని అన్నింటిని కాకపోయినా బలహీన వర్గాలకి చెందిన కార్మికుల, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల గౌరవ వేతనం , వంట చార్జీలు, ఇతర అలవెన్సులు సకాలంలో అందేలా చూడాలని వారు కోరుతున్నారు. ప్రభుత్వం మారిన ఖజానా పరిస్థితి మెరుగవ్వడం ఇప్పటికిప్పుడు కష్టమే అని ఉన్నతాధికారులు చెబుతున్నప్పటికీ ప్రయారిటీ ప్రాతిపదికన చూడాలని కోరుతున్నారు.

మాజీ గవర్నర్ తమిళిసై నామినేషన్ దాఖలు

అక్షర దర్బార్, చెన్నై ప్రతినిధి : తెలంగాణ మాజీ గెవర్నర్ తమిళిసై తమిళనాడు నుంచి లోక్ సభకు పోటీ చేయనున్నారు. ఈ మేరకు ఆమె సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలనే ఉద్దేశంతో తమిళిసై తెలంగాణ గవర్నర్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. చెన్నై సౌత్ సెగ్మెంట్ నుంచి ఆమె బరిలో నిలువనున్నారు. ఈ నియోజకవర్గానికి ఎన్డీఏ అలయెన్స్ అభ్యర్థిగా నామినేషన్ వేసినట్లు ఆమె 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. తమిళనాడుపై భాజపా ప్రత్యేక దృష్టి సారించింది. మెజార్టీ ఎంపీ స్థానాలు గెలుచుకోవడమే లక్ష్యంగా కీలక నేతలకు ఈసారి కాషాయ పార్టీ టికెట్లు కేటాయించింది. ఇందులో భాగంగానే తమిళిసైని బరిలో నిలిపింది.

పగలే వెన్నెల..!

- రేకంపల్లిలో పట్టపగలు వెలుగుతున్న వీధిలైట్లు
- పట్టించుకోని జీపీ సిబ్బంది

కొరవడిన ప్రత్యేక అధికారుల పర్యవేక్షణ

అక్షర దర్బార్, దుగ్గొండి : అధికారుల పర్యవేక్షణ లోపం, జీపీ సిబ్బంది నిర్లక్ష్యంతో పగలే వె న్నెలాయే అన్న చందంగా ఉంది దుగ్గొండి మం డలం రేకంపల్లి గ్రామంలో వీధిలైట్ల పరిస్థితి. గ్రామంలో గత కొన్ని రోజులుగా వీధిలైట్ల ఆటోమేటిక్ స్ట్రీట్ లైట్ టైమర్ వాడుకోవడంతో ని త్యం వెలుగుతూనే ఉన్నాయి. టైమర్ వాడుకోవడంలో జీపీ సిబ్బంది నిర్లక్ష్యం వహించడంతో పాటు అధికారుల పర్యవేక్షణ లోపించడంతో వీ ధిలైట్లు ఆఫ్ చేసే వారే కరువయ్యారని గ్రామ స్తులు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చే స్తు న్నా రు. పారిశుద్ధ్యంపై పట్టింపు లేనట్లుగా వ్యవహరించడంతో గ్రామ ప్రధాన రహదారులతో పాటు పురవీధుల్లో రోడ్లపై చెత్త నిలిచిపోయింది. సైడ్ డ్రైనేజీలో పూడిక మట్టి తీయకపోవడంతో కాల్వలో మట్టి ఎక్కడికక్కడ నిలిచిపోయింది. వెంటనే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

వేడుకల్లో పాల్గొన్నగ్రామస్తులు

కేశవాపురంలో ఘనంగా అష్టాదశ బ్రహ్మోత్సవాలు

అక్షర దర్బార్, దుగ్గొండి :మండలంలోని కేశవాపురంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అష్టాదశ బ్రహ్మోత్సవాలు కన్నుల పండువగా కొనసాగుతున్నాయి. రెండో రోజైన సోమవారం ఉదయం సింహ వాహన సేవలో స్వామివారిని ఆలయ ప్రాంగణం చుట్టూ సన్నాయి మేళాల మధ్య ఊరేగించారు. కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ కంది పూలమ్మ –తిరుపతి రెడ్డి, నిర్వాహకులు కంది సరళ–జితేందర్ రెడ్డి, కంది కృష్ణవేణి– మనోహర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకుడు సురేందర్

టికెట్ కేటాయింపులో మాదిగలకు అన్యాయం

కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకుడు కేసారపు సురేందర్

అక్షర దర్బార్, మల్హర్ : పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ విషయంలో మాదిగ జాతికి తీవ్రమైన అన్యాయం జరిగిందని మాదిగ జాతి నాయకుడు కేశారపు సురేందర్ మాదిగ, ఇందారపు వెంకటేష్ మాదిగ, గజ్జెల ఓదెలు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. తాడిచెర్లలో సోమవారం వారు మాట్లాడుతూ.. పెద్దపల్లి పార్లమెంట్ టికెట్ విషయంలో ప్రభుత్వం, జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర జనాభాలోఎక్కువ శాతం ఓటర్లు ఉన్న ఎస్సీ మాదిగ సామజిక వర్గానికి సముచిత స్థానం కల్పించకుండా, తక్కువ శాతం ఓటర్లు ఉన్న మాల సామాజిక వర్గానికి పెద్దపల్లి టికెట్ కేటాయించడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారసత్వ రాజకీయాలకు చరమగీతం పాడి పార్టీలో కష్టపడిన వారికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

కోటలో యువకుల హల్చల్

అక్షర దర్బార్, వరంగల్ ప్రతినిధి : ఖిలావరంగల్ కోటలో యువకులు హల్చల్ చేశారు. మద్యం సేవించి ఇరు వర్గాలు ఘర్షణకు దిగాయి. ఈ ఘటనలో పలువురు గాయపడ్డట్లు స్థానికులు తెలిపారు. వేర్వేరు కాలనీల నుంచి కోటకు కొందరు యువకులు వెళ్లారు. అప్పటికే మద్యం మత్తులో ఉన్న వారితో అక్కడే ఉన్న మరికొందరు గొడవ పడ్డారు. మాటలు దాటి కొట్టుకునే వరకు వెళ్లింది. అప్పటికే సహనం కోల్పోయిన స్థానిక యువకులు గొడవ చేసిన వారిపై ఎదురు దాడికి దిగడంతో వారు అక్కడి నుంచి పరారయ్యారు. కొద్దిసేపు కోటలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.